## క్లుప్తంగా

### నేమకల్లు హుండీ ఆదాయం రూ.16,27,000



కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్:** ప్రసిద్ధిచెందిన నేమకల్లు ఆంజినేయస్వామి హుండీ ఆదాయం పెరిగింది. శనివారం దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రాణి పర్యవేక్షణలో హుండీ కానుకలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు లెక్కించినట్లు ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం హుండీ ఆదాయం రూ. 16,27,000 వచ్చిందన్నారు. గతేడాది రూ. 9,83,000 వచ్చిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర, ఆలయ కమిటీ సభ్యులు, కర్ణాటక బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

### డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**రాయదుర్గం రూరల్:** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి విద్యార్థులు సోమవారం నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘురామమూర్తి శనివారం ఓ ప్రకటనలో సూచించారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకూ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలన్నారు. జూలై 3న సీట్ల కేటాయింపు, 4వ తేదీ నుంచి తరగతులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9030260294, 934682204, 9989660435, 9738404413 నంబర్లను సంప్రదించాలన్నారు.

### ప్రభుత్వ బడిలో చేర్చాలంటూ హెచ్‌ఎం ప్రచారం



పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరుతున్న హెచ్‌ఎం రమణప్ప

**కూడేరు:** ప్రభుత్వ బడుల్లో కార్పొరేటుకు దీటుగా మౌలిక వసతులు, విద్యా బోధన ఉంది. మీ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించండి.. విద్యావంతులుగా తీర్చిదిద్దుతామని మండలంలోని కొర్రకోడు హైస్కూల్ హెచ్‌ఎం రమణప్ప శనివారం ఉదయం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు చేపడుతోందని పిల్లల తల్లిదండ్రులను కలసి వివరించారు. పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యా కానుక ద్వారా బూట్లు, బెల్టులు, యూనిఫారం, పుస్తకాలు ఉచితంగా ఇస్తామన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందన్నారు.

### ఘనంగా షంషీర్ ఊరేగింపు

**కణేకల్లు:** మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో ఖాద్రియా ఉరుసులో భాగంగా శనివారం వేకువజామున షంషీర్ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. దర్గా నుంచి మెయిన్ రోడ్డు వరకూ షంషీర్‌ను మేళతాళాల నడుమ ఊరేగించారు. భక్తులు షంషీర్‌ను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఖాద్రియా పీఠాధిపతి సయ్యద్ గౌసే సమ్‌దాని పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ



శేషారెడ్డి

**కూడేరు:** తహసీల్దార్‌గా శేషారెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆయన వైఎస్సార్ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సక్సెనా అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్లారు. అనంతరం పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నేతలు ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

### ఎమ్మెల్సీని కలసిన జిల్లా వ్యవసాయ అధికారి



ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి

**వజ్రకరూరు:** మండలంలోని కొనకొండ్ల గ్రామంలో శనివారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. వ్యవసాయశాఖ చేపడుతున్న కార్యక్రమాలు, విత్తనాల పంపిణీ, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న సేవలపై చర్చించారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్సీ కోరారు. కార్యక్రమంలో డివిజన్ సహాయ సంచాలకురాలు పద్మాజ, సాంకేతిక ఏఓలు వెంకట్‌కుమార్, రాకేష్‌నాయక్, బాలునాయక్ మండల వ్యవసాయ అధికారి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు అండగా ఉంటాం

- గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్వాగతిస్తున్న జనం



శ్రీరంగాపురంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

**బెళుగుప్ప:** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలు ఆప్యాయంగా స్వాగతిస్తున్నారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో అండగా ఉంటామన్నారు. శనివారం మండలంలోని శ్రీరంగాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేకు సర్పంచ్ సాహితీరెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులతో కలసి ఆయన విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తరగతి గదుల సమస్యను పరిష్కరిస్తామని మండల పరిషత్, రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, ఆవులెన్న సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, , మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి, సర్పంచ్ రామిరెడ్డి, నాయకులు త్రిలోక్‌రెడ్డి, మారుతిరెడ్డి, పురుషోత్తం, రమేష్, ఎండీ పెద్దన్న, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లోకేష్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, మాధవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సచివాలయం ప్రారంభం**



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

**బెళుగుప్ప:** మండలంలోని శ్రీరంగాపురంలో గ్రామ సచివాలయ భవనాన్ని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిదులతో కలసి శనివారం ప్రారంభించారు. నూతన భవనాన్ని సుమారు రూ.40 లక్షల నిధులతో చేపట్టినట్టు పీఆర్ జేఈ సుధాకర్ తెలిపారు. సచివాలయాల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణులకు అందుబాటులోకి తీసుకువచ్చారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో శ్రీరంగాపురం, నక్కలపల్లి సర్పంచ్‌లు సాహితీరెడ్డి, రామిరెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి, తహసీల్దార్ హుస్సేన్ పీరా, ఎంపీడీఓ రామచంద్ర, ఎస్ఐ రామకృష్ణయ్య, ఏఓ పృథ్వీసాగర్, ఏపీఎం ఆంజనేయులు, విద్యుత్ ఏఈ గంగాధర్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ శ్రీరాములు, సచివాలయ అధికారులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కళ్యాణదుర్గానికి కృషి చేద్దాం



ఆటోలను ప్రారంభిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

**కళ్యాణదుర్గం:** స్వచ్ఛ కళ్యాణదుర్గానికి అందరం కృషి చేద్దామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. స్థానిక టీ సర్కిల్‌లో శనివారం కళ్యాణదుర్గం పరిశుభ్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఈ–ఆటోలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ కళ్యాణదుర్గాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ–ఆటోలను తీసుకొచ్చిందన్నారు. ఆయా వార్డుల్లో తడి, పొడి చెత్త సేకరణ కోసం ఈ–ఆటోలను వినియోగించుకోవాలన్నారు. పరిశుభ్రమైన కాలనీలను తయారు చేసి ఆదర్శంగా నిలవాలని మంత్రి ఆపరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కమిషనర్ వెంకటేశులు, సిబ్బంది హరి, కో ఆప్షన్ అప్జల్, హబీబ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధ జలాలతో రోగాలు దూరం



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జోహార్‌కుమార్

**బొమ్మనహాళ్:** శుద్ధ జలాలతో రోగాలు దూరమవుతాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జోహార్‌కుమార్, శ్రీరామిరెడ్డి పథకం డీఈ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ స్టాలిన్ సూచించారు. మూడు రోజులుగా వాంతులు, విరేచనాలతో బొల్లనగుడ్డం గ్రామస్తులు కొంతమంది బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ గ్రామంలో శనివారం వారు పర్యటించారు. ప్రజలకు అందుతున్న తాగునీటిని పరిశీలించారు. వారు మాట్లాడుతూ వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. క్లోరినేషన్ చేసిన అనంతరం నీటిని ట్యాంకులో నింపాలన్నారు. అలాగే వైద్యాధికారి రఫీయా సుల్తానా ఆధ్వర్యంలో రెండో రోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదిలింగ, పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఏఈ చైతన్యకుమార్‌రెడ్డి, ఏఎన్ఎం గోవర్ధన, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ‘అనుబంధ’ కమిటీల ఏర్పాటు

**వజ్రకరూరు:** మండలంలో వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల కమిటీలకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను నియమించారు. ఈ మేరకు శనివారం ఉరవకొండ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి వజ్రకరూరు మండలానికి సంబంధించి అనుబంధ విభాగాల నియామకాల వివరాలను వెల్లడించారు. పార్టీ మైనారిటీ విభాగం కమిటీ అధ్యక్షుడిగా పట్వా ఖాజాపీరా ఉపాధ్యక్షులుగా హబీబ్, సత్తార్, ప్రధాన కార్యదర్శులుగా మాబూ, రజియా, మస్తాన్‌వలి, బాబు, కార్యదర్శులుగా రహమాన్, పెద్దపీరాసాబ్, ముస్తఫా, మైనురుద్దీన్, ఇబ్రహీం, నబీరసూల్‌ను నియమించారు. ఎస్సీ విభాగం కమిటీ అధ్యక్షుడుగా మల్లెల జగదీష్, ఉపాధ్యక్షులుగా నల్లబోతుల రాజు, ఎం.కిష్టప్ప, ప్రధాన కార్యదర్శులుగా నల్లబోతుల కిరణ్, దాసరి గోవిందు, ఎస్.అంజలీదేవి, నాగేంద్ర, కార్యదర్శులుగా శ్రీనివాసులు, చౌడప్ప, ప్రభుదాస్, దాసరి రామక్రిష్ణ నియామకమయ్యారు. ఎస్టీ విభాగం కమిటీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌నాయక్, ఉపాధ్యక్షులుగా శీనానాయక్, రామచంద్రనాయక్, ప్రధాన కార్యదర్శులుగా యోగానంద, సుంక్యానాయక్, కుమార్‌నాయక్, సుంకేనాయక్, కా ర్యదర్శులుగా బీకానాయక్, వెంకట్‌నాయక్, అంజినయ్య, దాసునాయక్‌ను నియమించారు. మహిళా విభాగం కమిటీ అధ్యక్షురాలుగా ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలుగా సుశీలమ్మ, పార్వతి, ప్రధాన కార్యదర్శులుగా నాగేశ్వరమ్మ, రామాంజనమ్మ, మల్లేశ్వరి, అనిత, కార్యదర్శులుగా లీలావతి, జ్యోతిభాయి, సుంకలమ్మ, జీసాస్ మేరీ, శాంతి నియామకమయ్యారు. యూత్ విభాగం కమిటీ అధ్యక్షుడిగా గోవర్దన్, ఉపాధ్యక్షులుగా వీరాంజనేయులు, పీర్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా వీరాంజనేయులు, సుంకప్ప, బోయ రమేష్, రంగనాథ్‌యాదవ్, కార్యదర్శులుగా నాగార్జున, రాజశేఖర్, తిరుమలేష్‌నాయక్, పూజారిను నియమించారు. సేవాదళ్ మండల కమిటీ అధ్యక్షుడిగా వైద్యనాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా కురుబ ధనుంజయ, ప్రకాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కిష్టన్న, బోయప్రసాద్, విజయ్‌కుమార్ నాయక్, ముత్యా లు, కార్యదర్శులుగా రామలింగ, హ్యుమయూన్ నియామకమయ్యారు. మరోమారు సీఎంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడానికి అనుబంధ విభాగాల సభ్యురు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు.

## పేద కుటుంబాల్లో ‘వైఎస్సార్ బీమా’ వెలుగు



నగదు అందజేస్తున్న కాపు భారతి

**రాయదుర్గం:** నిరుపేద కుటుంబాల్లో వైఎస్సార్ బీమా పథకం వెలుగులు నింపనుందని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో హరిజన రత్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి భీమా పథకం ద్వారా రూ.లక్ష మంజూరు చేసింది. తక్షణ సాయంగా అందించే రూ.10 వేల నగదును శనివారం పార్టీ నాయకులు, అధికారులతో కలసి కాపు భారతి బాధిత కుటుంబానికి అందజేశారు. స్థానిక కౌన్సిలర్ వన్నూర్‌స్వామి, పార్టీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు డిష్ గోవిందు, ఫకృద్దీన్, షబ్బీర్, నాయకులు గంగాధర, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

**పరామర్శ**

**కణేకల్లు:** మండలంలోని పులచెర్లలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బషీర్‌ను శనివారం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం బషీర్ గుండెకు యాంజియోగ్రాం చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కాపు భారతి ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పులచెర్ల మాజీ సర్పంచు బోయ రవి, గోపులాపురం సర్పంచు ప్రకాష్‌చౌదరి పాల్గొన్నారు.

## సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం



కంబదూరు: కర్తనపర్తి గ్రామ సచివాలయంలో రైతుకు పత్రాలు అందజేస్తున్న సబ్ రిజిస్ట్రార్ రామ్మోహన్

**కంబదూరు:** మండలంలోని కర్తనపర్తి గ్రామ సచివాలయంలో భూముల రిజిస్ట్రేషన్ సేవలు శనివారం ప్రారంభించారు. ఇప్పటికే రీసర్వే పూర్తయిన రైతు విశాలక్షి భూమిని కుమారుడికి రిజిస్ట్రేషన్ చేయించారు. కళ్యాణదుర్గం సబ్‌రిజిస్ట్రార్ రామ్మోహన్ రైతుకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఇక నుంచి భూముల రిజిస్ట్రేషన్, వాహనాల రిజిస్ట్రేషన్ కోసం రైతులు ఎక్కడికీ వెళ్ళాల్సిన అవసరం లేకుండా స్థానిక గ్రామ సచివాలయాలలోనే సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నయాజ్ అహమ్మద్, సర్పంచ్ శివ, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ గణేష్, ఆర్ఐ కిరణ్, వీఆర్‌ఓ మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి నారమ్మ, డిజిటల్ అసిస్టెంట్ దీపిక, రైతులు పాల్గొన్నారు.

**కుందుర్పి:** మండలంలోని 16 గ్రామ సచివాలయాల్లోనే భూముల రిజిష్టేషన్లు చేయనున్నట్లు కళ్యాణదుర్గం సబ్‌రిజిస్ట్రార్ రామోహన్ తెలిపారు. శనివారం ఎనుములదొడ్డి గ్రామ సచివాలయంలో ఎస్.మల్లాపురం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు చెందిన భూములను రిజిష్ట్రేషన్ చేసి పత్రాలు అందజేసినట్లు సబ్ రిజిష్టార్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమారి, వైస్ ఎంపీపీ బీజప్ప, సర్పంచ్ మహదేవమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, వీఆర్‌ఓ అశోక్, రైతులు పాల్గొన్నారు

### నెలాఖరులోపు రెన్యూవల్ చేసుకోండి

**కూడేరు:** ఈ నెలాఖరులోపు క్రాప్ లోన్లు తీసుకున్న రైతులంతా రెన్యూవల్ చేసుకోవాలని స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రమణమ్మ సూచించారు. శనివారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంక్ పరిధిలో 3,500 మంది రైతులు క్రాప్ లోన్లు తీసుకోగా అందులో 318 మంది రైతులు అప్పు తీసుకొని ఏడాది దాటినా రెన్యూవల్ చేసుకోకపోవడంతో ప్రభుత్వం నుంచి అందే బెనిఫిట్స్‌ను కోల్పోయారన్నారు. ఇంకా సుమారు 500 మంది రెన్యూవల్ చేసుకోవాల్సిన రైతులున్నారన్నారు.

### ‘తాగునీటి సమస్య పరిష్కరించాలి’

**విడపనకల్లు:** మండల కేంద్రంలో వారం రోజులుగా తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించు కోవడం లేదని శనివారం సచివాలయం–1 ఎదుట సీపీఐ, ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెంద్రాయుడు ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. పోలీసులు అక్కడకు వెళ్లి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సాయంత్రంలోపు తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు.

### 20న కంటి వైద్యశిబిరం

**వజ్రకరూరు:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 20న ఉదయం 8గంటలకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.భీమిరెడ్డి సహకారంతో సుశీల నేత్రాలయ మెటర్నటీ హాస్పిటల్(కర్నూలు) వైద్యులు ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు ఉప సర్పంచు మధుసూదన్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ భాస్కర్‌రెడ్డి శనివారం తెలిపారు. మండలవాసులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### సర్కస్ ఏర్పాటుపై అభ్యంతరం

**రాయదుర్గం:** పట్టణంలోని కణేకల్లు రోడ్డులోనున్న బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం సర్కస్ ఏర్పాటుపై హెచ్‌ఎం వెంకటేశ్‌బాబు, క్రీడాకారులు, స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్కస్ ఏర్పాటు వల్ల విద్యార్థులు, క్రీడాకారులకు ఇబ్బంది ఉంటుందన్నారు. డీఈఓ ద్వారా పర్మిషన్ పొందాకే అనుమతిస్తామన్నారు. దీంతో 13 వాహనాల్లో తెచ్చిన సామగ్రి లారీలకే పరిమితమైంది.

## జగనన్న సురక్ష పథకంపై అవగాహన

**రాయదుర్గం రూరల్:** జగనన్న సురక్ష పథకంపై ఎంపీడీఓ కొండయ్య అధ్యక్షతన శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుంచి జూలై 23 వరకు నిర్వహించే జగనన్న సురక్ష పథకంలో సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి సమస్యలను గుర్తించి సచివాలయాల్లో పరిష్కరించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు ఈ పథకంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. కార్యక్రమంలో డీటీ సురేష్ బాబు, ఏఓ చిక్కణ్ణ పాల్గొన్నారు.

**కణేకల్లు:** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలందించడమే ‘జగనన్న సురక్ష’ పథకం ఉద్దేశమని తహసీల్దార్ రజాక్‌వలీ సూచించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ‘జగనన్న సురక్ష’ పథకం అమలుపై సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఈనెల 23లోపు సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ రఘురామిరెడ్డి, ఈఓఆర్‌డీ గూడెన్న తదితరులు పాల్గొన్నారు.

**శెట్టూరు:** మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జగనన్న సర్క్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఫణికుమార్, డీఎల్‌పీఓ రఘురామరావు, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### గుండె వైద్య శిబిరానికి స్పందన

**కూడేరు:** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురానికి చెందిన కిమ్స్ సవీరా ఆస్పత్రి సౌజన్యంతో శనివారం కూడేరులోని హైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 150 మందిదాకా వైద్యం కోసం తరలి వచ్చారు. గుండె సమస్య ఉన్న 10 మందిని శస్త్ర చికిత్స కోసం రెఫర్ చేశామని డాక్టర్ నాగరాజు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు తోపుదుర్తి వెంకటలక్ష్మమ్మ, సవీరా ఆస్పత్రి ఏజీఎం నూర్ మహమ్మద్, సిబ్బంది రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

### భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు

**ఉరవకొండ రూరల్:** భ్రూణ హత్యలకు పాల్పడితే వైద్యులు, క్లినిక్‌లపై కఠినచర్యలు తప్పవని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేష్‌నాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని మోపిడి గ్రామంలో అతిసార వ్యాధి నిర్మూలన, లింగ వివక్షత, భ్రూణ హత్యలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫి, సీఓ భగవాన్‌దాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


### కుక్క దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలు

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని వేర్వేరు ప్రాంతాల్లో కుక్కదాడిలో ఇద్దరు చిన్నారులకు గాయలయ్యాయి. అజీజియా టాకీస్ ఏరియాలో ఇంటి బయట ఆడుకుంటున్న తిమ్మక్క , 24వ వార్డులో విష్ణుసాయిపై కుక్క దాడి చేసి రక్తగాయాలు చేసింది. శనివారం సాయంత్రం ఈ ఘటన జరగ్గా గాయపడిన చిన్నారులకు రాయదుర్గం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందజేశారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

**కూడేరు:** గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గం చూపడంలో గ్రామ పోలీసు, మహిళా పోలీసు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్ సూచించారు. శనివారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌లో కాఫీ విత్ మెన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల వారీగా స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తగు సలహా సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ ఏఎస్ఐ రామానాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ ఆణిముత్యానికి సన్మానం



పురస్కారం అందుకుంటున్న విద్యార్థిని ఎం. గీత

**రాయదుర్గంటౌన్/రాయదుర్గం రూరల్:** పట్టణంలోని కేజీబీవీ ఇంటర్ ఫలితాల్లో 956 మార్కులతో జగనన్న ఆణిముత్యాల కింద జిల్లా టాపర్‌గా ఎంపికైన ఎం.గీత(బైపీసీ)ను శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా సత్కరించారు. కేఎస్ఆర్ బాలికల కళాశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో కలెక్టర్, డీఈఓ చేతుల మీదుగా కేజీబీవీలో టాపర్‌గా నిలిచిన గీతకు రూ.50 వేలు నగదు, మెడల్, సర్టిఫికెట్‌ను అందజేసి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పలు మున్సిపల్ హైస్కూళ్లలో టెన్త్‌లో ఉత్తమ ప్రతిభతో జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థులకు ఘనంగా సత్కరించారు. పట్టణంలోని కళ్యామఠం మున్సిపల్ హైస్కూల్‌లో చైర్‌పర్సన్ శిల్ప ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఎంపికైన వారిని సత్కరించి నగదు, మెడల్, సర్టిఫికెట్లను అందజేశారు.

**ఆణిముత్యాల చెక్కుల పంపిణీ**

**గుమ్మఘట్ట:** మండల వ్యాప్తంగా జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ఎంజేబీ గురుకుల పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు చెక్కులను పంపిణీ చేశారు. విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సాహిస్తున్న జగనన్న ఆణిముత్యాలకు విశేష స్పందన లభిస్తోంది. ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కమిటీ చైర్మన్ల సమక్షంలో విద్యార్థులకు చెక్కులను అందించారు. పాఠశాలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ.3,000, ద్వితీయస్థానానికి రూ.2000, తృతీయ స్థానం విద్యార్థికి రూ.1000 చొప్పున ఆర్థిక సహాయం అందించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### బాల్య వివాహాలను అరికడదాం

**కళ్యాణదుర్గం:** బాల్య వివాహాలను అరికట్టాలని సీడీపీఓ లక్ష్మీప్రసన్న సూచించారు. స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణంలో శనివారం పట్టణ సీఐ తేజమూర్తితో కలిసి మహిళా పోలీసులకు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళా పోలీసులు వారి పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం వివిధ స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేస్తూ జీఓ ప్రకారం గ్రామస్థాయిలో బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. బాల్య వివాహాలు నివారించాల్సిన బాధ్యత మహిళా శిశు సంరక్ష కార్యదర్శులదేనన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు నాగమధు, ఆశాబేగం, కానిస్టేబుళ్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**చదువుతోపాటు సంస్కారం నేర్పాలి**

**కళ్యాణదుర్గం:** పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే చదువుతో పాటు సంస్కారం నేర్పాలని కుటుంబ ప్రబోధన్, విభాగ్(అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాల) ప్రముఖ్ చింతా మునిస్వామి సూచించారు. స్థానిక సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో శనివారం కుటుంబ ప్రబోధన్‌పై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కరణం తిరుమలరావు,షిర్డీనాథ్ పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు**

**కళ్యాణదుర్గం:** కళ్యాణదుర్గం– హనిమిరెడ్డి పల్లి గ్రామాల మధ్య శనివారం రాత్రి ట్రాక్టర్, బైకు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో వెంకటంపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ రహమత్, సయ్యద్ సుభాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంకటంపల్లి నుంచి బైక్‌లో వారు కళ్యాణదుర్గం వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో సయ్యద్ రహమత్‌కు ఎడమ కాలు విరగగా, సుభాన్ తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. బెళుగుప్ప పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**నేడు ‘గడప గడపకూ మన ప్రభుత్వం’**

**గుమ్మఘట్ట:** మండలకేంద్రంలో సోమవారం ఉదయం 6 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

**భూ రికార్డులు పక్కాగా చేపట్టాలి**

**కుందుర్పి:** జగనన్న భూహక్కు పథకంలో భాగంగా గ్రామాల్లో సర్వే నిర్వహించి భూరికార్డుల్లో ఎలాంటి అవినీతికి తావివ్వకుండా పక్కాగా నమోదు చేయాలని తహసీల్దార్ విజయకుమారి, డీటీ తిప్పేస్వామి సూచించారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జగనన్న భూహక్కు పథకం భూసర్వేపై సర్వేయర్లు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

**విద్యాభివృద్ధికి ప్రాధాన్యం**

**కంబదూరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఉప సర్పంచ్ శ్యామంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గురుమూర్తి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అభినా,ఉపాధ్యాయుడు శంకర్ పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలి**

**కళ్యాణదుర్గం:** జగనన్న కాలనీల్లో పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలని మండల ప్రత్యేక అధికారిణి లక్ష్మీ ప్రసన్న సూచించారు. గరుడాపురంలో శనివారం హౌసింగ్ డే నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బాలాజీ, హౌసింగ్ ఏఈ లోక్‌నాథ్ చౌదరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ తిరుపాల్ నాయక్, స్థానిక నాయకులు హనుమంతరాయుడు, మహేష్ పాల్గొన్నారు.

**ప్రజల చెంతకే వైద్య సేవలు**

**కంబదూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకే వెళ్లి వైద్య సేవలను అందిస్తున్నామని వైద్యాధికారి ఆసియా అన్నారు. శనివారం అయ్యంపల్లిలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.